

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

శుక్రవారం15 నవంబరు 2024


# గ్రౌండ్ బేస్ లెర్నింగ్ ప్రారంభం



విద్యార్థినిలకు అవగాహన ● ధ్యాన్ చంద్ చౌరస్తా తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల కళాశాల మరియు పాఠశాల ను సందర్శించి గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



● ప్రతి వారం సరికొత్త అంశంతో బాల బాలికలకు వివరాత్మక విశ్లేషణ అవగాహన
● బాలల దినోత్సవ రోజున మెదక్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలు
● ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్ గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమంపై

మిగతా 4లో

## అండర్ 14-17 బేస్ బాల్ క్రీడాకారుల ఎంపిక



సిద్దిపేట:మేజర్ న్యూస్: క్రీడాకారులు చక్కని ప్రతిభ కనబరిచి సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి సౌందర్య. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సిద్దిపేట ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 14,17 బాల,బాలికల బేస్ బాల్ ఎంపికలు గురువారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక సేయింట్ పాల్స్ పాఠశాలలో జరగ్గా ఇందులో మొత్తం 250 మంది బాల,బాలికలు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి పాల్గొన్నారని తెలిపారు ఎస్ జి ఎఫ్ సిద్దిపేట కార్యదర్శి సౌందర్య.ఇందులో ఎంపిక కాబడిన బాల,బాలికలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఈనెల 16 నుండి 18 వరకు ఎన్టీఆర్ మినీ స్టేడియం నిర్మల్ లో జరిగే అండర్ 17 బాల,బాలికల రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.ఎంపిక చేయబడిన క్రీడాకారులందరూ చక్కగా ఆడి సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిక్షపతి,సతీష్ కుమార్,రాజ్ కుమార్,ఉప్పలయ్య, నవీన్,వెంకటేష్ తదితర పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

## రైతులకు సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలి

: మంత్రి కొండా సురేఖ





మిగతా 5లో

## ప్రణాళికా బద్ధంగా చదివి విజయాలను సాధించాలి



జిల్లా కలెక్టరు

ఏం.మను చౌదరి

మిగతా 4లో

## ప్రవేట్ వెంచర్ కోసం ప్రభుత్వ భూమి నుంచి 80ఫీట్ల రహదారి

- అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూమి - జరుగుతున్న పనులను అడ్డగించిన గ్రామస్తులు





మిగతా 5లో

# అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన

## ఐసిడిఎస్ , సిడీపీఓ మరియు సూపర్వైజర్

రాయికొడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని సిరూర్ గ్రామములోని గురువారం నాడు అంగన్వాడీ కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీలు చేసిన ఐసిడిఎస్, సిడిపీఓ అంజమ్మ ,మరియు సపర్వేజర్ విజయలక్ష్మి తనిఖీలు చేశారు.అనంతరం గ్రామములోని గర్భిణీ స్త్రీలను అక్కడున్నటువంటి అంగన్వాడీ కేద్రానికి పిలిపించుకొని అంగన్వాడీ కేంద్రంలో మీకు అన్ని విధాలుగా పౌష్టికాహారం,గుడ్లు, పాలు, ఇస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. పిల్లలకు కూడా అన్ని విధాలుగా గుడ్లు,పౌష్టికాహారం అందిస్తున్నరా లేదా అని కూడా వివరాలను స్వీకరించడం జరిగింది. అదే విధంగా అంగన్వాడీ కేద్రం ఎలా ఉందో పరిశీలించడం జరిగింది. అంతే అంతే కాకుండా అక్కడున్న రికార్డులను నిశితంగా పరిశీలించి అంగన్వాడీ కేద్రములోని చిన్నారుల ఎత్తు బరువులను తూకం వెహించి వాటికి సంబంధించిన వివరాలను రికార్డులో నమోదు చేయించారు.అంగన్వాడీ టీచర్ ను సమయపాలన పాటిస్తూ సిబ్బంది పూర్తి స్థాయిలో సేవలంచాలన్నారు, అనంతరం అక్కడున్న అంగన్వాడీ టీచర్ గర్భిణీ,స్త్రీలకు అన్ని విధాలుగా పౌష్టికాహారం,గుడ్లు, పాలు, అందించడం



జరుగుతుంది అని గ్రామ గర్భిణీ మహిళలు తెలిపారు అంగన్వాడి టీచర్ లలితాంజలి ని సిడిపోఓ మరియు సూపర్వైజర్ అభినందించారు ఈయొక్క కార్యక్రమంలో మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం నాగపురి గ్రామ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో గ్రామస్తులైన ప్రజ్ఞాపురం నర్సింలు గారు 20వేల రూపాయల విలువైన ప్రింటర్ అందజేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.మల్లికార్జున్ రెడ్డి గారు మాట్లాడుతూ పాఠశాలకు దాతలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని అన్నారు. ప్రాథమిక పాఠశాలను ప్రైవేటు పాఠశాలకు ధీటుగా రూపొందించుకోవడంలో గ్రామస్తుల సహకారం అవసరమని అన్నారు. ఇలాగే గ్రామస్తులందరి సహాయంతో నాగపురి ప్రాథమిక పాఠశాలను మండలంలో ఆదర్శవంతమైన పాఠశాలగా నిలుపుతామని అన్నారు, మరియు ఈ కార్యక్రమంలో ప్రింటర్ దాత శ్రీ ప్రజ్ఞాపురం నర్సింలు గారు మాట్లాడుతూ పాఠశాలకు ఏ విధమైన సహాయమైనా చేయడానికి ముందుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లపోచమ్మ దేవాలయ చైర్మన్ గూడెం మహేష్ గారు,మరియు తాజా మాజీ సర్పంచ్ సంతోషికరుణాకర్ గారు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శోభ గారు మరియు పాఠశాల ఉపాధ్యాయులు



బాల్ రెడ్డి, సంపత్ గార్లు, విద్యార్థుల తల్లిదండ్రులు మహేందర్, అబ్బాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రింటర్ దాత నర్సింలు గారిని పాఠశాల ఉపాధ్యాయులు శాలువా మెమొంటోతో సత్కరించారు. బాలల దినోత్సవం సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

# ఆకునూరు పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

## హెచ్ఎంమేడిచెల్మి అయోధ్య

చేర్యాల మేజర్ న్యూస్ : పిల్లలు అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణాన్ని ఇంటివద్ద కల్పించాని ఆకునూరుప్రాథమిక పాఠశాల హెచ్ఎం మేడిచెల్మి అయోధ్య అన్నారు. గురువారం మండలంలోని ఆకునూరుఎంపీపీఎస్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి బాలల దినోత్సవాన్నిజరుపుకున్నారు. పిల్లలు ప్రేమగా చాచా నెహ్రూ అని పిలిచే దేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినం ఆ రోజే బాల్యం విలువకు, బాల సంక్షేమానికి విలువ ఇవ్వాలని చెప్పేవారనిఅన్నారు. పిల్లలు అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణాన్ని ఇంటివద్ద పెద్దలే కల్పించాలనివివరించారు. పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు క్రీడల్లో అన్ని రంగాల్లోరాణించాలన్నారు. గంజాయి మత్తు పదార్థాలు లాంటివి అలవాటు పడకుండా పలు జాగ్రత్తలుతీసుకోవాలని సూచించారు. గత నెల మూడవ శనివారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశంలోఉ




పాధ్యాయులు నరేష్ చేసిన ప్రయోగానికి జిల్లా స్థాయి ప్రశంసాపత్రం రావడం సంతోషకరమని,ఉపాధ్యాయున్ని పలువురుఅభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ మెంబర్ అందె అశోక్, ఉపాధ్యాయులు రాధాబాయి, శ్యామ్ సుందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, రాజయ్య, సమ్మయ్య, నరేష్, సరోజినీ దేవి, రాధబాయ్, భవానీ విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి స్కూల్స్ లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

**- విద్యార్థులకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం**

**- కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ కరస్పాండెంట్ డాక్టర్ ఏ.నాగరాజు**

పటాన్ చెరు మేజర్ న్యూస్...పటాన్ చెరు పట్టణం సీతారామపురం కాలనీ, శాంతినగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లలో కరస్పాండెంట్ డాక్టర్ ఏ.నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం చిల్డ్రన్స్ డే సందర్భంగా స్కూల్ లలో విద్యార్థిని విద్యార్థులు పాటలు పాడుతూ, ఆటలాడుతూ, నృత్యాలు చేస్తూ అందరిని అలరించారు. చిల్డ్రన్స్ డే లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు కోకో, కబడ్డీ, బ్యాడ్మింటన్ తదితర క్రీడలను నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఏ.నాగరాజు మాట్లాడుతూ.. మా కృష్ణవేణి స్కూల్స్ లో ప్రతి చిల్డ్రన్స్ డే కీ ఇదేవిధంగా క్రీడలు నిర్వహించడం



జరుగుతుందని అన్నారు. విద్యార్థులు చాలా చక్కగా పాల్గొంటారని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో మంచి ప్రోత్సాహాన్ని అందజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్, వేణుగోపాల్ రెడ్డి, టీచర్లు మహేశ్వరి, సునీత, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

## అంగన్వాడీ టీచర్లు అండాలు, ఉపేంద్ర



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల : చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అంగరంగ వైభవంగా, ఘనంగా, కన్నుల పండుగగా బాలల దినోత్సవం జరిగింది. అంగన్వాడి టీచర్లు చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్, చాక్లెట్స్ పంచిపెట్టారు. అనంతరం అంగన్వాడి టీచర్లు కత్తుల అండాలు, ఉపేంద్రలు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు మంచి మార్గంలో నడిపిస్తూ నైతిక విలువలు నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన

## మున్సిపల్ బి జె పి టౌన్ అధ్యక్షుడు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతినగర్ లో నివసించే ఒడిశా రాష్ట్రానికి చెందిన రుక్మిణి (46సం")అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది.స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ టౌన్ అధ్యక్షుడు కె జె ఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని కుటుంబానికి భరోసా కల్పించారు.కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలుస్తూ అంత్యక్రియల నిమిత్తం(10,000)రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, దిలీప్, సాయి ,ఓంకార్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# మధుమేహం వ్యాధిపట్ల జాగ్రత్తగా ఉండండి

## - లైన్స్ క్లబ్ అధ్యక్షులు- పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్




రేగోడు సూర్య -మేజర్ న్యూస్: మధుమేహం వ్యాధిపట్ల జాగ్రత్తగా ఉండాలనిలైన్స్ క్లబ్ అధ్యక్షులు- పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, లైన్స్ క్లబ్ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు లు అన్నారు. గురువారం రేగోడు లో లైన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులతో కలిసి అంతర్జాతీయ మధుమేహం (షుగర్) వ్యాధి దినోత్సవం సందర్భంగా ర్యాలీ తీశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మధుమేహం( షుగర్) వ్యాధి ఉన్నవారు. సమయానికి మందులు వేసుకోవాలని అతి ఆహారం తీసుకోవద్దని శరీరానికి శ్రమ, వాకింగ్ అవసరమని అన్నారు. అతి ఆహారం, అతిగా ఆలోచించడం శరీరానికి మంచిది కాదని మధుమేహం వ్యాధి తో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని సూచించారు. మధుమేహం వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని లేనిచో ఇతర అవయవాలపై ప్రభావం పడే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా, మాజీ ఎంపిటిసి మన్నే నరేందర్, మాజీ సర్పంచ్ సంగమేశ్వర్, పూర్ణచందర్, ఏఎంసి డైరెక్టర్లు శ్రీధర్, ఫాజిల్, భద్ర రెడ్డి, నాయకులు భాస్కర్, శివకుమార్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని కొల్చారం మండలం

**- చరిత్ర పుటల్లో కొల్చారం (కోలాచలం) - సమీపంలో ప్రసిద్ధ ఏడుపాయల దుర్గ భవాని. - ప్రసిద్ధ దిగంబర 108 పార్శ్వనాథుడు.**



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం చాలా సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోని పరిస్థితిలో వెనకబడిపోతుంది. కొల్చారం. చరిత్రపుటల్లో పేరుగాంచిన కోలాచలం ఇక్కడ కోలాచల మల్లీనాత సూరి వంటి మహాకవి పుట్టిన గడ్డ బస్ స్టాప్ ఆవరణలో తిరుమలయ్య కుచ్చ పై అప్పట్లో మహాయోగి ఇక్కడ ఉండడం విశేషం . పురాణాల కాలా ప్రకారం కొల్చారంలో వేయి స్తంభాల గుడి ఉన్నట్టు ఆనవాళ్లు తెలియజేస్తున్నాయి కొల్చారం గ్రామంలో ఎక్కడ తవ్విన దేవుళ్ళ ప్రతిమలు విగ్రహాలు కనిపించడం దీనికి ఆనవాళ్లు .30 . సంవత్సరాల క్రితం భూమిని తవ్వుతున్న క్రమంలో దిగంబర పార్శ్వనాత విగ్రహం బయటపడింది అప్పటినుంచి కొల్చారంలో జైన మత టెంపుల్ ని నిర్వహించి పూజలు చేస్తున్నారు ఇక్కడికి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి వెళ్తుంటారు. కొల్చారం లోని బస్ స్టాప్ ఆవరణలో షేక్ షాపోద్దిన్ దర్గా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ మొక్కులు చెల్లించి కార్యక్రమాలు నిర్వహిస్తారు కొల్చారం అంటే ప్రత్యేకమైన స్థలంగా చెప్పుకోవచ్చు. కొల్చారానికి ఎన్నో పురాణాలు సంబంధించిన ఆనవాళ్లు ఉన్నప్పటికీ కొల్చారం మండలాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యారు ఆనాటి తెలంగాణ పోరాటంలో కొల్చారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఆనాటి పాలకులకు అధికారులకు భయపడకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం గురించి రోడ్డుపై బైఠాయించి ఎన్నో ఉద్యమాలు చేపట్టారు అప్పట్లో కొల్చారం మండలం పేరు రాష్ట్రవ్యాప్తంగా మార-ుమోగిపోయింది. కానీ ఇప్పటికీ ప్రత్యేక తెలంగాణ వచ్చిన కొల్చారం మండలాన్ని మర్చిపోయారు ఎన్నో గవర్నమెంట్లు మారిన కొల్చారం మండల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉంది. కొల్చారం అంటే ఒక చరిత్ర ఆనాటి మల్లీనాత సూరి ఇక్కడ పుట్టి తన చిన్న వయసులో విద్య అభ్యాసాలు సరిగ్గా ఉండేది కాదు. తన తల్లిదండ్రులు పశువుల కాపరిగా పంపేవారు. రోజు పశువులని తీసుకొని కొల్చారం బస్ స్టాప్ ఆవరణలో ఉన్నటువంటి అప్పటి ఇప్పటి తిరుమలయ్య కూర్చో ఆవరణలో ఆవులని మేపేవారు చాలా రోజులు గడుస్తున్న క్రమంలో తిరుమలయ్య కుచ్చ పై దివ్య శక్తులు ఉన్నటువంటి యోగిని గుర్తించి తెలుసుకొని తనకి సేవలు చేసి అతని ఆశీర్వాదాలు పొంది మల్లీనాత సూరి నాలుకపై బీజాక్షరాలు లికించారు అప్పటినుంచి వేద పండితులుగా వెలుగులోకి వచ్చి చాలా సాహిత్యాలను రచించారు. క్రీస్తు శకం 1350 నుంచి 1430. మధ్య కాలంలో జీవించినట్టు ఆయన రచనల ద్వారా తెలుస్తుంది. మల్లీనాత సూరి లేకుంటే కాళిదాసు అంతటి మహాకవి ప్రపంచానికి తెలిసేవాడు కాదు. క్లిష్టమైన గ్రంథాలను తన వాఖ్యానం కాళిదాసు సాహిత్యాన్ని చిరస్మరణీయం చేసిన గొప్ప విద్వాంసుడు మల్లీ నాత సూరి పశువుల కాపరి నుంచి ప్రపంచ ప్రఖ్యాత కవిగా నిలిచాడు ఇప్పటికీ తన వంశికులు ఉన్నారు అతని ఆనవాళ్లు ఇప్పటికీ కనబడుతున్నాయి అంతటి మహామహులు పుట్టిన గడ్డ కొల్చారం గడ్డపై ఉన్నప్పటికీ కొల్చారం మండలానికి డెవలప్మెంట్ కరువైంది అప్పటి మల్లీ నాతో సూరి ఇంటి పేరే కొల్చారం గా వెలుగులోకి వచ్చింది . కొల్చారం అభివృద్ధికి తెలంగాణ గవర్నమెంట్ కొల్చారం ను తగు చర్యలు తీసుకొని అభివృద్ధి చేయాలి

# అగోరి మాతను దర్శించుకున్న కొల్చారం గ్రామస్తులు

**-మన ఇంటి ఆడపడుచులను కాపాడుకోవాలని. - మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని. - గోవుల వదను ఆపాలని అగోరి మాత.**



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం ప్రసిద్ధ శ్రీ ఏడుపాయల దుర్గ భవాని ఆలయాన్ని దర్శించుకుని అక్కడ పూజలు నిర్వహించి తిరుగు ప్రయాణంలో వెళుతున్న సమయంలో నర్సాపూర్ హైవే పైన అగోరిమాతను దర్శించుకున్న కొల్చారం గ్రామస్తులు అగోరి మాత మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకునే బాధ్యత మనపై ఉందని గోవుల వధను ఆపి సంరక్షించాలని . ప్రతి ఇంటి ఆడపిల్లలకు అండగా ఉండాలని హిందూ ధర్మాన్ని కాపాడాలని వివరించారు .హిందువుల గుడులను కాపాడుకోవాలి ఎవరైనా హిందువుల ఆలయాల జోలికి వస్తే ఊరుకునేది లేదని తెలిపారు ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్ .మ్యాదరి సత్యనారాయణ. పలాట అశోక్ గౌడ్. వైయస్. జట్టబోయిన శ్రీశైలం. సారా సుదర్శన్. రాజిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య



దుబ్బాక (అర్ సి) దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామానికి చెందిన కానిస్టేబుల్ పెంబర్తి నవీన్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని రాష్ట్రా ఎస్సీ ఎస్టీ కమిషన్ చెర్మన్ బక్కి వెంకటయ్య తెలుసుకుని మృతుడి కుటుంబాన్ని వారి సోదరులను పరామర్శించి ఓదార్చారు.ఆయనతో స్థానిక నాయకులు ఉన్నారు.

# ప్రసిద్ధ వీరభద్ర ఆలయంలో కార్తీకమాస ఉత్సవాలు


**- ప్రతి సంవత్సరము పూజలో పాల్గొంటున్న ఎమ్మెల్యేలు - శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వాములవారు -ప్రత్యేక అధికారులు వీఐపీలు**

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పురాతన ప్రసిద్ధ వీరభద్ర ఆలయం లో కార్తీక మాసం శుక్రవారం రోజున వీరభద్ర శివలింగం వినాయకుడు.తో కూడిన స్వామివారి ఆలయంలో ఉదయం నుండి ప్రతి సంవత్సరము కార్తీక మాసం ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుపుతారు చాలా పురాతన ఆలయాన్ని కొంతమంది యువకులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆలయ ని దృష్టిలో పెట్టుకొని ప్రతినెల చిట్టి నిర్వహిస్తూ ఆలయానికి మెరుగులు దిద్దుతున్నారు. ప్రతిరోజు పూజలు నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరము కన్నుల పండగగా. ఆలయంలో పూజలు నిర్వహిస్తూ దీపాలతో అలంకరించి టపాకాయలు కాలుస్తారు ఆలయ పూజారి. సంగప్ప బక్కయ్య అప్పల . శ్రీనివాస కృష్ణ శర్మ.(కిట్టు) ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తారు సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు రుద్రాభిషేకం మరియు ఆకాశదీపం ఒక ప్రత్యేక ఆకర్షణగా కనబడుతోంది. దీపారాధనలతో కూడిన కార్యక్రమం వీరభద్ర ఆలయ కమిటీ తరఫున



మరియు గ్రామ భక్తుల తరఫున కార్యక్రమం జరుపుతారు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించి.విజయవంతం చేయగలరని వీరభద్ర కమిటీ తెలియజేశారు.


# కుక్కల దాడిలో గొర్రెల మృత్యువాత



మద్దూర్/మేజర్ న్యూస్: కుక్కల దాడిలో గొర్రెలు మృత్యువాత పడిన సంఘటన మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో గురువారం చోటు చేసకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఒగ్గు కొమురయ్య అనే గొర్రెల కాపరి గత కొన్ని సంవత్సరాలుగా జీవనోపాధిగా గొర్రెలను కాస్తూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. రోజు మాదిరిగా గొర్రెలను మేపుకొని వచ్చి తన ఇంటి సమీపంలో ఉన్న గొర్రెల దొడ్డిలో బుధవారం సాయంత్రం తొల ఇంటికి వెళ్ళగా రాత్రి సమయంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేసినట్లు తెలిపారు. ఈ కుక్కల దాడిలో నాలుగు గొర్రెలు 11 గొర్రె పిల్లలు చనిపోయాయి. దీంతో గొర్రెల కాపరి ఒగ్గు కొమురయ్య కుటుంబానికి సుమారు 70 వేల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధితుడు కొమురయ్య వాపోయాడు. నష్టపోయిన తనను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ మధుమేహ దినోత్సవం

**- ఆరోగ్యకరమైన జీవనశైలితో డయాబెటీస్ నియంత్రించవచ్చు అంటున్నారు మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు**



రామచంద్రాపురం మేజర్ న్యూస్: మారిన జీవనశైలితో పాటు సరైన అవగాహన లేకపోవడం మధు మేహం చాలామందిని ఆందోళన పెడుతున్న సమస్య. ప్రతి పదిమందిలో ఒకరు షుగర్ వ్యాధి బారిన పడుతున్నారు. అయితే తమకు డయాబెటీస్ ఉందని చాలామందికి అవగాహన లేకపోవడమే ఈ వ్యాధి తీవ్రతకు కారణం. ప్రపంచ వ్యాప్తంగా ప్రాణాలు తీస్తున్న అనేక ప్రమాదకర వ్యాధుల జాబితాలో డయాబెటీస్ తొమ్మిదవ స్థానంలో ఉంది. మానవ రక్తంలో అధిక మోతాదులో చక్కెర నేరుగా కలవడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ దెబ్బతింటోంది. ఈ వ్యాధి కారణంగా అరికాళ్లు, కంటి నరాలు, గుండె, కిడ్నీలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మధుమేహంలో ప్రధానంగా రెండు రకాలు ఉన్నాయి. టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్. టైప్ 1 డయాబెటిస్ అనేది ఒక రకమైన జన్యుపరమైన రుగ్మత, ఇది ఒక తరం నుండి మరొక తరానికి వ్యాపిస్తుంది. అయితే టైప్ 2 డయాబెటిస్ మీ జీవనశైలి, చెడు అలవాట్ల కారణంగా వస్తుంది. ఒకసారి మధుమేహం వచ్చిదంటే దానిని పూర్తిగా నిర్మూలించలేని పరిస్థితి. జీవనశైలి మార్పులు చేసుకోవడం, ఆహార అలవాట్లను మార్చుకోవడం తప్ప వేరే మార్గం లేదనే చెప్పాలి. ప్రతిరోజు కనీసం గంట వాకింగ్, సైక్లింగ్, జాగింగ్, స్కిప్పింగ్ లేదా శారీరక వ్యాయామంతో గూడిన ఆటలు మంచివి. స్మోకింగ్కు దూరంగా ఉండాలి. స్ట్రెస్ తగ్గించుకోవాలి. కనీసం రోజులో



15 నుంచి 20 నిముషాల పాటు ధ్యానం, యోగా, డీప్ బ్రీథింగ్ వ్యాయామాల ద్వారా స్ట్రెస్ను తగ్గించుకోవచ్చును. ఫ్యామిలీలో ఎవరికైనా డయాబెటీస్ ఉంటే ఖచ్చితంగా ఏడాదికి ఒక్కసారైనా హెల్త్ స్క్రీనింగ్ చేయించుకోవడం మంచిది అని అన్నారు డాక్టర్ పి. కిరణ్మయి,సీనియర్ కన్సల్టెంట్ జనరల్ ఫిజిషియన్, డయాబెటిస్ మరియు థైరాయిడ్ స్పెషలిస్ట్

# గ్రౌండ్ బేస్ లెర్నింగ్ ప్రారంభం

● ప్రతి వారం సరికొత్త అంశంతో బాల బాలికలకు వివరాత్మక విశ్లేషణ అవగాహన ● బాలల దినోత్సవ రోజున మెదక్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలు ● ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్ గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమంపై విద్యార్థినిలకు అవగాహన ● ధ్యాన్ చంద్ చౌరస్తా తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల కళాశాల మరియు పాఠశాల ను సందర్శించి గ్రౌండ్ బేస్ లెర్నింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....జిల్లాలో అన్ని ఉన్నత పాఠశాలలో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని ప్రారంభించేలా పగడ్బందీగా ప్రణాళికలు తయారు చేయాలని విద్యాధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. గురువారం తెలంగాణ గురుకుల బాలికల కళాశాల మరియు పాఠశాలలో గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకుల కళాశాలలో 9వ తరగతి విద్యార్థినిలకు భౌతిక శాస్త్రంలోని దూరం– స్థానభ్రంశం, వడి – వేగం అనే అంశంపై ఉపాధ్యాయుడిగా మారి వారికి అర్థమయ్యే రీతిలో బాలికలకు బోధించారు. అనంతరం ప్రశ్నలతో వారి సామర్థ్యాలను పరీక్షించి వారిని అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు చదువులలో బట్టి విధానాన్ని పక్కనపెట్టి మన శాస్త్రవేత్తలు కనుగొన్న చక్కటి సూత్రాలతో అర్థం చేసుకొని సులభతరంగా విద్యను అభ్యసించాలని తద్వారా ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చు అని చెప్పారు. త్వరలో జిల్లాలో ఉన్న సైన్స్ గణిత ఉపాధ్యాయులకు గ్రౌండ్ బేస్ లెర్నింగ్ పై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని వీరి శిక్షణ పొందిన అనంతరం అన్ని ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేసినట్లయితే విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచి భవిష్యత్తుకు పునాదులుగా వేసిన వాళ్లమవుతామని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం అగస్త్య ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న సైన్స్



మేళాను సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఈ సైన్స్ మేళాలో విద్యార్థులు స్వయంగా సరికొత్త ప్రయోగం తయారు చేసే విధంగా వారిని ప్రోత్సహించే దిశగా వారికి అవగాహన కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈఓ నీలకంఠం రిసోర్స్ పర్సన్ ప్రభు స్థానిక పాఠశాల ప్రిన్సిపల్ తారా సింగ్ సంబంధిత ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రణాళికా బద్ధంగా చదివి విజయాలను సాధించాలి

## జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : విజేతలను ఆదర్శ%శీ%గా తీసుకొని ప్రణాళిక బద్దంగా చదివి విజయాలను అందుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి యువత కు సూచించారు. గురువారం జిల్లా గ్రంధాలయం లో గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న 57 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ హాజరై కార్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ జిల్లాలో గ్రంధాలయల ద్వారా చుదువుకోవడం వలన యువత సాధించిన ఉద్యోగాల గురించి తెలియజేసి దుబ్బాక, మిరుదొడ్డి నుండి కాంపిటేషన్ ఎగ్జామ్స్ కోసం ప్రిపేర్ అవడానికి సిద్దిపేట గ్రంధాలయానికి రోజు రావడానికి యువతకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. అక్కడి లైబ్రరీలో సౌకర్యాలు పెంచాలని, సిద్దిపేట లైబ్రెరీలో రీడర్స్ కోసం అదనపు గది,టాయిలెట్స్, ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. పార్కింగ్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో గోల్ పెద్దగా పెట్టుకుని ప్రణాళిక బద్దంగా ప్రతిరోజూ చదివితే ఉన్నంతస్థానానికి ఎదుగుతారని అన్నారు. బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ లాంటి కష్టపడి చదువుకొని సమాజానికి ఉపయోగపడేల ఉన్నంతంగా ఎదిగిన వారిని ఆదర్శనంగా తీసుకోవాలన్నారు. టిజీపిఎస్సి గ్రూప్ 2 మరియు 3 పోస్ట్ లతో పాటు అన్ని ప్రభుత్వ ఎగ్జామ్స్ చక్కగా ప్రిపేర్ ఆయి రాయాలన్నారు. యుపిఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్ష కోసం తాను ఎలా చదివి మొదటిసారే ఎలా విజయం సాధించింది తెలిపి సివిల్ సర్వీస్ మూడు విడుతల పరీక్ష కోసం ఏయే బుక్స్ చదువలో, ఎలా ప్రిపేర్ కావాలో మోటివేషన్ చేశారు. విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా లైబ్రరీ లో అవుసరమైన వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, గ్రంధాలయ అధికారులు, విద్యార్థులు, రీడర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి వేడుకలు




చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల : భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి సందర్భంగా చేర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు మంచాల చిరంజీవులు ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీకాంత్ ,మాజీ మార్కెట్ ఛైర్మెన్ పూర్మా ఆగంరెడ్డి కౌన్సిలర్లు ముస్త్యాల యాదగిరి ఆడేపు నరేందర్ చేర్యాల మండల మాజీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ కాటం శ్రీనివాస్,ఎండీ జహీరోద్దీన్ గుస్క కృష్ణ ,ఎండీ ఖాజా అంబాల రాము గౌడ్ పోతుగంటి ప్రసాద్ తుమ్మ శ్రీనివాస్ పచ్చిమడ్ల సత్యనారాయణ బుడిగే రమేష్ బుడిగె వెంకటేష్ చింతల మల్లేశం మేడిచెల్మి రాకేష్ అంబటి అంజయ్య గోపిశెట్టి నవీన్ కల్కి రమేష్ బండి శ్రీనివాస్ మిట్టపల్లి నర్సిరెడ్డి ,ఐత రవి బడే మియా రమేష్ రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయాల చైర్మన్‌కి వినతిపత్రం అందజేత



దుబ్బాక (అర్ సి) దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గంలో ఉన్న గ్రంధాలయాలను అభివృద్ధి చేయాలని సిద్దిపేట జిల్లా గ్రంధాలయాల చైర్మన్ లింగమూర్తికి నియోజకవర్గం నాయకులు యువత వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిరుదొడ్డి దుబ్బాక లైబ్రరీలను అభివృద్ధి చేసి మౌళిక వసతులను ఏర్పాటుచేసి డిజిటల్ లైబ్రరీలుగా మార్చాలని విన్నవించగా చైర్మన్ సానుకూలంగా స్పందించి వెంటనే కలెక్టర్ తో మాట్లాడగా కలెక్టర్ అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారని త్వరలోనే మిరుదొడ్డి దుబ్బాక లైబ్రరీలను సందర్శించి అధికారుల నాయకుల దృష్టికి తీసుకువెళ్లి యువతకు నిరుద్యోగులకు అన్ని కాంపిటీటివ్ బుక్స్ నెల నెలా వచ్చే విజేత మాసపత్రికలు తదితర బుక్స్ అందుబాటులో ఉండేటట్లు చూస్తామని చైర్మన్ లింగమూర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి జే ఎస్ పార్టీ జిల్లా కో కన్వీనర్ సూకూరి ప్రవీణ్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కీసరి స్వామి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటి ఓబీసీ అధ్యక్షుడు వడిచెర్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతినగర్ లో నివసించే ఒడిశా రాష్ట్రానికి చెందిన రుక్మిణి(46) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబానికి భరోసా కల్పించారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలుస్తూ అంత్యక్రియల నిమిత్తం యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి వి.వి.ఆర్ ఫౌండేషన్ ద్వారా అయిదు వేల(5,000) రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శేఖర్, విజయ్, దత్తు, దిలీప్, సాయి, ఓంకార్, భీమ రావు, రాజు, మహంతి, శంకర్, కిషోర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నూతన వదువుకు పుస్తే,మట్టెలు

### అందచేసిన బిజెపి నాయకులు



కొల్చారం మేజర్ న్యూస్: రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు శ్రీ రామిరెడ్డి రఘువీరారెడ్డి సహకారంతో కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన కర్రే జ్యోతి,సత్యనారాయణ దంపతుల కుమార్తె పూజ వివాహానికి పూస్తే ,మట్టెలు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, కిష్టపూర్ శక్తికేంద్రం ఇంచార్జీ వడ్ల చంద్రశేఖర్,బూత్ అద్యక్షులు ఎంచర్ల శేఖర్ యాదవ్, సాదుల ఉషయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దుర్గాప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లాల్లో వరిదాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడ ఎటువంటి చిన్న సమస్య కుడా ఉత్పన్నం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర అటవీ పర్యావరణం , దేవాదాయ శాఖ మంత్రి (ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి) కొండా సురేఖ తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి వరిదాన్యం కొనుగోలపై ఉమ్మడి మెదక్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దాన్యం కొనుగోలుపై ఎక్కడ ఎటువంటి వ్యాఖ్యాలకు తావులేకుండా, దాన్యం కొనుగోలు విజయవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్, మిల్లర్ల విషయంలో రైతులకు సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, జిల్లాల్లో రోజువారిగా జరిగే దాన్యం కొనుగొలు గురించి తెలుసుకోవడం పాటు నివేదికలను కూడా తెప్పించుకొని పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం జిల్లాల్లో జరిగిన కొనుగోలు నివేదికలను పంపించాలని అన్నారు. దొడ్డు, సన్న వడ్ల కొనుగోలు కొరకు వేరు వెరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సన్న వడ్ల ఇచ్చే బోనస్ విషయంలో అలస్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. బయటి రాష్ట్రాల నుండి కొనుగోలు కేంద్రాలకు దాన్యం దిగుమతి కాకుండా జిల్లా బార్డర్ లలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దత్తు దర ప్రకారం దాన్యం కొనుగోలు చేయడంతో పాటు కొనుగోలు జరిగిన 48 గంటలలో రైతులకు డబ్బులు అందేలా చూడాలన్నారు. అకాల వర్షాలతో దాన్యం తడిపి పాడవకుండా వాతావరణ శాఖ అధికారుల సూచనల మేరుకు రైతులను అప్రమత్తం చేయడంతో పాటు ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పలిన్లు, గన్ని సంచులు, మాయిస్చర్ మిషన్ తదితరాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. కొనుగోలు విషయంలో రైతులు గందరగోలానికి గురికాకుండా చూడడంతో పాటు, పండించిన చివరి గింజ వరకు కొనుగోలు జరుగుతుందనే విషయం రైతులకు చేరేలా చూడాలని,



అవసరమైన చోట భోజన ఏర్పాట్లను కుడా చేపట్టాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి మాట్లాడుతూ జిల్లాలో 3.50 లక్షల నుండి 4 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం దిగుబడి రావడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా 419 దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 41421 మెట్రిక్ టన్నుల వరిదాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, కొనుగోలు జరిగిన వెంటనే రైతులకు డబ్బులు చెల్లించే ప్రక్రియను కూడా వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎక్కడ సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్, సివిల్ సప్లై డిఎం. ప్రవీణ్, సివిల్ సప్లై అధికారి తనూజ, మార్కెటింగ్ అధికాం నాగరాజు లు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను పటిష్టపరచాలి

**- గ్రామీణ విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను ఏర్పాటు చేయాలి - జిల్లా గ్రంథాలయాల చైర్మన్ కి వినతిపత్రం అందజేసిన యువత**



దుబ్బాక (అర్ సి) దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గంలో ఉన్న గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని సిద్దిపేట జిల్లా గ్రంథాలయాల చైర్మన్ లింగమూర్తికి నియోజకవర్గం నాయకులు యువత వినతిపత్రం అందజేశారు. మిరుదొడ్డి దుబ్బాక లైబ్రరీలను అభివృద్ధి చేసి మౌళిక వసతులను ఏర్పాటుచేసి డిజిటల్ లైబ్రరీలుగా మార్చాలని విన్నవించగా చైర్మన్ సానుకూలంగా స్పందించి వెంటనే కలెక్టర్ తో మాట్లాడగా కలెక్టర్ అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారని పేర్కొన్నారు. త్వరలోనే మిరుదొడ్డి దుబ్బాక లైబ్రరీలను సందర్శించి అధికారుల నాయకుల దృష్టికి తీసుకువెళ్లి యువతకు, నిరుద్యోగులకు అన్ని కాంపిటీటివ్ బుక్స్ నెల నెలా వచ్చే విజేత మాసపత్రికలు తదితర పుస్తకాలను అందుబాటులో ఉండేట్లు చూస్తామని చైర్మన్ లింగమూర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సూకూరి ప్రవీణ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కీసరి స్వామి, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటి ఓబీసీ అధ్యక్షుడు వడిచెర్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ వెంచర్ కోసం ప్రభుత్వ భూమి నుంచి 80ఫీట్ల రహదారి

## - అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూమి - జరుగుతున్న పనులను అడ్డగించిన గ్రామస్తులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలో సర్వేనెంబర్:1002 ప్రభుత్వ భూముల నుంచి ఎనబై ఫీట్ల రహదారిని ఉట్ల రెవెన్యూ పరిధిలోని వంద ఎకరాలలో ఏర్పాటు చేయనున్న ప్రైవేట్ వెంచర్ కోసం రహదారి నిర్మాణం చేస్తున్నారు. ప్రభుత్వ భూమి నుంచి ప్రైవేటు వ్యక్తుల కోసం రహదారిని ఎలా నిర్మిస్తారని జిన్నారం గ్రామస్తులు గురువారం రోజు జరుగుతున్న పనులను నిలిపివేయాలని సదరు కాంట్రాక్టుకు సూచించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో జిన్నారం మండల కేంద్రంలోని ఒక వెయ్యి రెండు సర్వేనెంబర్ లో ప్రభుత్వ భూమి నుంచి ప్రవేట్ వెంచర్ కోసం ఎనబై ఫీట్ల రహదారి నిర్మాణం చేస్తున్నారని దీనికి స్థానిక ఎమ్మెల్యే మద్దతు తెలపడం దురదృష్టకరమన్నారు. 10 సంవత్సరాల కాలంలో పేదవాళ్లకు గజం భూమి కూడా ఇవ్వని స్థానిక ఎమ్మెల్యే ప్రైవేటు వెంచర్ల కోసం భారీ ఎత్తున రహదారిని నిర్మాణం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వపరంగా అనుమతి లేని ఈ రహదారిని నిలిపివేయలని హెచ్చరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను అడ్డం పెట్టుకొని ప్రైవేటు వెంచర్ కోసం స్థానికంగా ఉన్న నాయకులు సహకరిస్తున్నారన్నారు. బడా రియల్ వ్యాపారుల కోసమే జూనియర్ కళాశాలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గ్రామం శివారులో ఏర్పాటు చేసి విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేసిన నాయకులు ప్రస్తుతం జూనియర్ కళాశాల ఉన్న స్థలంలో స్టేడియం రావాల్సి ఉండగా పై భాగంలో ఉన్న వందల ఎకరాలకు రహదారి లేకుండా పోతుందనే ఉద్దేశంతోనే స్టేడియం ను మరో స్థలానికి మార్పు చేసిన నాయకులే ఇప్పుడు వెంచర్ కోసం రహదారి ఏర్పాటు కోసం పూర్తి సహకారం అందిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూమిలో నుంచి వేసే రహదారిని రెవిన్యూ అధికారులు అడ్డుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితుల్లో రహదారిని నిర్మించే పరిస్థితి లేదని అడ్డుకోకుంటే పూర్తిస్థాయిలో టెంట్ వేసుకొని నిరసన తెలుపుతామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ ను కలిసిఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో నుంచి వేస్తున్న ఎనబై ఫీట్ల రహదారి అడ్డుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని తహశీల్దార్ బిక్షపతికి వినతిపత్రం ఇచ్చారు.కార్యక్రమంలోగ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక మాస పూజలు




పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : కార్తీకమాస పురస్కరించుకొని పెద్ద శంకరంపేట పట్టణంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మహిళలు గురువారం ఉసిరి తులసి చెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఉసిరి తులసి చెట్ల వద్ద ఒత్తుల హెూమం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉసిరి తులసి చెట్లకు ప్రత్యేకంగా అలంకరణ చేసి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఆలయంలో అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుని అక్కడే వనభోజనాలు చేశారు.. మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర దేవాలయంలో పలు ఆలయాల్లో కూడా కార్తీకమాస ప్రత్యేక పూజలు నిర్వహించారు.ద

## చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటరు



దుబ్బాక (అర్ సి) దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: చిల్డ్రన్స్ డే సందర్భంగా గురువారం రోజు స్థానిక సిద్ధార్థ కాన్సెప్ట్ స్కూల్ దుబ్బాక లో చిన్నారులు అందరు రేపటి బావి బారత పౌరులుగా ఎదిగేలోపు వారికి స్వచ్ఛమైన వాతావరణం స్వచ్ఛమైన గాలి స్వచ్ఛమైన భారత దేశంగా ఉండాలనే ఉద్దేశంతో విద్యార్థులు అందరు కలసి పర్యావరణాన్ని కాపాడుకునే దిశగా ఒక్కొక్కరు ఒక మొక్క ను నాటడం జరిగింది, ఈ విధంగా ప్రతీ సంవత్సరం నవంబర్ 14వ రోజున ప్రతి విద్యార్థి కూడా తమ ఇంటి వద్ద ఒక్క చెట్టు ను పెట్టి దానిని వారితో పాటుగా పెంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో దుబ్బాక ట్రెస్మా మండల అధ్యక్షులు కె రవీందర్ పాల్గొని పిల్లలను అభినందిచారు.

## సిద్ధప్ప వరకవి ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



కోహెడ మేజర్ న్యూస్ :మండలంలోని గుండారెడ్డిపల్లి సిద్ధప్ప వరకవి ఆశ్రమంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు అనంతవరం మాణిక్యలింగం తెలిపారు. సిద్ధప్ప వరకవి విగ్రహం వద్ద పూజలతోపాటు, సరస్వతి ఆలయం వద్ద గాయత్రి యజ్ఞం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఆశ్రమంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉమ్మడి నిజామాబాద్, మెదక్ తదితర ప్రాంతాల నుంచి ఇప్పటికే సిద్ధప్ప శిష్యులు ఆశ్రమానికి చేరుకున్నట్లు తెలిపారు. శిష్యులచే భజన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు

# నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులు : జిల్లా జడ్జి లలిత కుమారి



కొండాపూర్ మేజర్ న్యూస్: చిల్డ్రన్స్ డే సందర్భంగా అంగన్వాడి ఆధ్వర్యంలో మల్కాపూర్ పాఠశాలలో పిల్లలకు వివిధ సంస్కృతి కార్యక్రమాలు ఆటపాటలతో వినోదాత్మ క కార్యక్రమాన్ని నిర్వహించారు వివిధ గ్రామాల నుండి ఈ కార్యక్రమానికి అంగన్వాడి పిల్లలు హాజరై ఆటపాటలతో అలరించారు గోపులారం అంగన్వాడి పిల్లలు వివిధ రాష్ట్రాల వేషధారణతో అందరి అందరిని ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా జడ్జి లలిత కుమారి మాట్లాడుతూ చిన్న పిల్లలకు సరైన విద్య వైద్యాన్ని అందించాలని వారిలోని సృజనాత్మకతను వెలికి తీసే బాధ్యత మన అందరి పైన ఉందన్నారు నేటి పిల్లలను విద్యాబుద్ధులతో తీర్చిదిద్దితే రేపటి భావితరాలకు బాటలు వేసిన వారవుతారన్నారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ సూపర్వైజర్ విమల అంగన్వాడి టీచర్లు అనసూయ మంజుల మార్తమ్మ విజయలక్ష్మి వనిత పద్మ ప్రేమల మాలతి పాఠశాల విద్యార్థులు అంగన్వాడి పిల్లలు పాల్గొన్నారు



# ఈ మోరికి బాధ్యులు ఎవరు?!



- 16 కౌన్సిలర్ ఎవరు? ఎక్కడ?
- అసలు ఇది ఏ కౌన్సిలర్ కిందికి వస్తుంది
- అండర్ గ్రౌండ్ మోరిని ఓపెన్ గా వదిలి పెట్టారు
- దీంతో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ కారణం అవుతున్నాయి
- గత పదేళ్ల నుండి అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా ఫలితం శూన్యం
- అసలు ఈ వాడకట్టు తూప్రాన్ మున్సిపల్ లో ఉన్నట్టా? లేనట్టా?
- ఎన్నికల అప్పుడే నా వార్డు అంటే నా వార్డు అంటూ గుర్తొస్తుందా?
- ఓట్లేడానికే సూర్య నగర్ కాలనీ ఉందా?!
- మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత మున్సిపాలిటీ పాలకవర్గానికి లేదా?!

తూప్రాన్, మేజర్ న్యూస్: తూప్రాన్ పట్టణం మెదక్ జిల్లాలోని రెండో అతిపెద్ద మున్సిపాలిటీ. కానీ కనీస సౌకర్యాలు కూడా కరువు. పేరుకు వందల కోట్లు అభివృద్ధి పనులు చేశామని నాయకులంతా ఎన్నికలప్పుడు పెద్దపెద్ద గొప్పలు చెప్పుకుని, దర్జాగా ఓట్లు ఓట్లు వేయించుకున్నారు. కానీ ఓ చిన్న సమస్య గురించి ప్రస్తావిస్తే మాత్రం మొహం చాటేస్తున్నారు. ఇది తూప్రాన్ మున్సిపల్ దుస్థితి. వివరాల్లోకెళ్తే... తూప్రాన్ తాసిల్దార్ కార్యాలయం (పాత మున్సిపల్) వెనకాల ఉన్న సూర్య నగర్ కాలనీని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఓవైపు కల్లు కాంపౌండ్ ఇంపు, మరోవైపు ఓపెన్ నాల కంపు రెండు కలగలిపిన మోరీ నీళ్ళు బయటికి వెళ్లాల్సి ఉండగా, విచిత్రంగా ఆ మోరి నీళ్ళే అంతా తిరిగి ఇళ్లలోకి చేరుతోంది. మా వార్డుకు వచ్చిన కౌన్సిలర్ ప్రశ్నిస్తే ఈ వార్డు నాకు రాదు అంటే నాకు రాదు అంటూ తప్పించుకు తిరుగుతున్నారు. అలాంటప్పుడు మా వార్డులోకి ఎందుకు వస్తున్నారు. అందులో ఒకరు స్వయాన మున్సిపల్ వైస్ చైర్మన్ కాగా మరొకరు బడా పారిశ్రామికవేత్త. కొంతలో కొంత చైర్మన్ పరిష్కారం మార్గం కోసం వెతికిన పరిష్కారం కాలేదు. పదేళ్లపాటు పరిపాలించి ఓ చిన్న 100 మీటర్ల గల్లీకే పరిష్కారం చూపలేని వాళ్ళు మహాసముద్రం లాంటి తూప్రాన్ పట్టణాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో, మునుముందు ఎలా అభివృద్ధి చేస్తారో చూపించాలి మరి. గతంలో సవ్యంగా సాగుతున్న ఓపెన్ నాలా(మోరీ)ని కొంతమంది అక్రమార్కులు తమ స్వలాభం కోసం చెడగొడితే, స్పందించాల్సిన అసలు కౌన్సిలర్లు, అధికారులు ఎక్కడి నుంచో తీసుకొచ్చిన బెండడిని, మట్టిని కలిపి ఉన్న మోరిని కాస్త మూసేశారు. ఇప్పుడా నీళ్లు ఎక్కడికి వెళ్లాలి అన్న ప్రశ్నకు మాత్రం ఎవరి దగ్గర సమాధానం లేదు. మున్సిపల్ చైర్మన్ అడిగితే కమిషనర్ అడగమంటాడు కమిషనర్ ను అడిగితే కౌన్సిలర్ ను అడగమంటారు కౌన్సిలర్ ను అడిగితే బిల్లులు రాలేదు అంటాడు. బిల్లు ఎందుకు రాలేవంటే ప్రభుత్వం మారింది అంటారు. మరి ఆ ప్రభుత్వంలో ఉన్నపుడు ఏం చేసినట్టో? మరి కొన్ని గల్లీలో ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ యథేచ్చగా సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వేయించిన విషయం తూప్రాం పట్టణం మొత్తం తెలిసిందే. అయినా అడ్డుకుందామంటే, ఎందుకు మన తూప్రాన్ పట్టణమే అభివృద్ధి చెందుతుంది లే అనే ఉద్దేశంతోనే ఈ విషయంలో ఎటువంటి అభ్యంతరాలు చెప్పలేదు. కానీ చిన్న మోరి విషయంలో ఎందుకింత నిర్లక్ష్యం, ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు. పనులు చేయడం చేతకాకపోతే కౌన్సిలర్ గా పోటీ చేయడం మానుకోవాలి, అంతేగాని బిల్డప్ కోసమో రియల్ ఎస్టేట్ కోసమో పోటీ చేసి తడి బట్ట వేసుకొని ఇంట్లో ఉంటాం అంటే కుదరదు కదా. ఇప్పటికైనా సంబంధిత నాయకులు, కౌన్సిలర్లు, అధికారులతో పాటు చివరికి జిల్లా కలెక్టర్ కూడా స్పందించి ఈ వరికి పరిష్కారం చూపాలని సూర్య నగర్ కాలనీ వాసులు, ప్రజలు, వాహనదారులు, కోరుకుంటున్నారు. ఇదే విషయమై తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డిని వివరణ కోరగా...

**విషయం ఇప్పుడే నా దృష్టికి వచ్చింది పరిశీలించి చర్యలు తీసుకుంటా**

– మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి – సూర్య నగర్ కాలనీలో నెలకొన్న మోరి సమస్య తన దృష్టికి ఇప్పుడే వచ్చిందని, పరిశీలించి క్షేత్రస్థాయిలో పర్యటించి తగు చర్యలు తీసుకుంటానని నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు.

# గులాబి గుండాల కుట్రలు..!

**-శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం**

**-డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్**



చిన్నకోడూరు, మేజర్ న్యూస్: రైతుల ముసుగులో కొంత మంది గులాబీ గుండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని డిసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామంలో ప్రభుత్వ అధికారులపై జరిగిన దాడిని కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామన్నారు. గురువారం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్ తో కలిసి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే హరీష్ రావు,కేటీఆర్ పెంచి పోషిస్తున్నా గుండాలు రైతుల ముసుగులో దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం వెలగబెట్టిన నాడు ఏం తప్పు చేశారని ఆనాడు ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టారని ప్రశ్నించారు. ఎగిసి ఎగిసి పడుతున్న కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో దళితులకు బేడీలు వేసిన సంగతి మరచిపోయారా? అని మండిపడ్డారు. మల్లన్న సాగర్ లో రైతులను దేశద్రోహులుగా చిత్రీకరించారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరు మీద కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల ఉసురు తగిలి నేడు బిఆర్ఎస్ అధికారం కోల్పోయి ఏమి మాట్లాడాలో తెలియని స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి దిగజారుడు పనులు చేస్తున్నారని ఆరోపించారు. హరీష్ రావు, కేటీఆర్ చేసే కుట్రలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని,గులాబీ గుండాల కుట్రలను రైతాంగం అర్థం చేసుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో హరీష్ రావు, కేటీఆర్ జైలు పాలు కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు పేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల అశోక్,చిన్నకోడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉడుత జయంత్, మండల కార్యదర్శి కొరిమి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల స్వామి పాల్గొన్నారు.

# చిన్నా కిష్టాపూర్ లో ఎన్ఎస్ఎస్ క్యాంప్




కుకునూర్ పల్లి,మేజర్ న్యూస్: సీఎంఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కుకునూరు పల్లి మండల పరిధిలోని చిన్న కిష్టాపూర్ గ్రామంలో ఈ నెల 18 నుండి 24 వరకు ఏడు రోజులపాటు క్యాంపును నిర్వహిస్తున్నామని జేఎన్టీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శోభారాణి మరియు సీఎంఆర్ కళాశాల చైర్మన్ గోపాల్ రెడ్డి గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు రోజులపాటు క్యాంపులు నిర్వహించి గ్రామంలో వాలంటీర్లు గ్రామ సర్వే స్వచ్ఛభారత్ మెడికల్ క్యాంపు రైతులు వృద్ధులతో పరస్పర అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతాయని అన్నారు. వాలెంటర్లు కళ నైపుణ్య అభివృద్ధి క్రమశిక్షణ క్రియాశీల భాగస్వామ్యం వల్ల వ్యక్తిగత అభివృద్ధి సాధించడం సులభతరం అవుతుందన్నారు. విద్యార్థులు ప్రతి కార్యక్రమంలో పాల్గొని క్యాంపును వినియోగించుకోవాలనీ సూచించారు. గ్రామంలో 100 శాతం డిజిటల్ బ్యాంకింగ్ ప్రతి వ్యక్తికి ఇన్సూరెన్స్ ఉండేలా ప్రత్యేకంగా సర్వే జరిపి ప్రజలకు ఉపయోగపడేలా అవగాహన కల్పిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో చిన్న కిస్టాపూర్ యువజన విభాగం యువసేన యూత్ నాయకులు సదానంద గౌడ్ రమేష్ గణేష్ సంజు , మద్దూరి రాజిరెడ్డి మాజీ సర్పంచ్ కర్రోళ్ల కనకయ్య మండల బిజెపి అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి కళాశాల డైరెక్టర్ రంజిత్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# భవితాలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : స్థానిక సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఘనంగా బాలల దినోత్సవం వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజ్ మాట్లాడుతూ దేశానికి ప్రథమ ప్రధానిగా సేవలందించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే స్వతంత్ర సమరంలో మహాత్మా గాంధీకి తోడుగా చేసిన పోరాటం గణనీయ-ుమైనదని కొనియాడారు. పిల్లలు అంటే అమితంగా ఇష్టపడే నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం గా జరుపుకోవడం ఎంతైనా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి రాజు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రెయిన్బో స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : స్థానిక సదాశివపేట పట్టణంలోని రెయి-న్బో పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవి మాట్లాడుతూ మన మొదటి ప్రధాని నెహ్రూ మన దేశానికి సేవలందించారని అలాగే అతనికి పిల్లలంటే ఎంతో ఇష్టమని అందుకే అతని జన్మదినాన్ని బాలల దినోత్సవం గా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెయిన్బో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల పెండి వేతనాలు వెంటనే చెల్లించాలి

రామచంద్రపురం మేజర్ న్యూస్ : గ్రామ పంచాయితీ కార్మికుల పెండిరగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ లినేడు ఎఐటియుసి ఆధ్వర్యంలో పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్ర డ్కెరెక్టర్ సృజన వినతిపత్రం సమర్పించటంలి జరిగింది. ఈ సందర్భంగా లిఎఐటియుసి గ్రామ పంచాయితీ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు టంగుటూరి నర్సింహ్మా రెడ్డి, బి.వెంకటరాజంలులి మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామపంచాయితీల్లో పనిచేస్తున్న కార్మికులకు సుమారు 2 నెలల నుండి 5 నెలల వరకు వేతనాలు రాకపోవటం వలన కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వేతనాలు లేకపోవటంతో పిల్లల చదువులకు, నిత్యావసర సరుకులు కొనుక్కోలేక, అనారోగ్యం పాల్కెనప్పుడు హాస్పటల్కు చూపెట్టుకోలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేయటం జరిగింది. కార్మికులందరికి 8 గంటల పనిదినాన్ని అమలు చేయాలని, వారాంతపు, పండుగ, జాతీయ, ఆర్జిత సెలవులు ఇవ్వాలని, ఇయస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, కార్మికులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా అవసరం ప్రాతిపదికన సిబ్బందిని నియమించాలని, కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలని, కార్మికులకు సంవత్సరానికి 3 జతల యూనిఫాం, 250 గ్రాముల కొబ్బనూనె, 6 సబ్బులు 2 కిలోల బెల్లం,చెప్పులు, ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోయిన కార్మికునికి 10 లక్షల బీమా, సహజ మరణానికి 5 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని,



జి.ఓ.నెం.51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత కెటగిరీలను యధావిధంగా కొనసాగించాలని, ట్రాక్టర్లకు ఇన్సూరెన్స్ చేయించాలని, డ్క్రెవర్లకు పంచాయితీల ద్వారా ల్కెసెన్సులు ఇప్పించాలని, గ్రామ పంచాయితీ కార్మికులందరికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రతి నెలా 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, అర్హత కల్గిన బిల్కలెక్టర్, కారోబార్లను సహాయ పంచాయితీ కార్యదర్శులుగా నియమించాలని కోరటం జరిగింది. దీనికి స్పందించిన డ్కెరెక్టర్ విషయాలన్నింటిని సమీక్షించి కార్మికులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి గ్రామపంచాయితీ కార్మిక సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, రామచంద్రయ్య, లోడే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం సాగుపై అవగాహన కల్పించిన అదికారులు

అక్బర్పేట్/ భూంపల్లి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పోతిరెడ్డి పేట క్లస్టర్ ఆయిల్ పామ్ తోట ఆవరణలో ఉద్యాన శాఖ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై గురువారం రోజున అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి డి. రమేష్ మరియు వ్యవసాయ అధికారి వి. సత్యాన్వేష్గారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ యొక్క సాగు విశిష్టత ప్రాముఖ్యత యాజమాన్య పద్ధతులు మరియు ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితీ వివరాలను రైతులకు క్లుప్తంగా వివరించారు.ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. మిగతా అన్ని రకాల పంటలతో పోలిస్తే పామాయిల్ పంట రైతులకు అనేక ప్రయోజనాలను చేకూర్చుతుంది అన్నారు. ఆయిల్ పంట పైన ఆసక్తి ఉన్న రైతులు తమకు దగ్గరలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు గాని మండల వ్యవసాయ అధికారి గారికి గాని అలాగే ఆయిల్ పంప్ కంపెనీ ప్రతినిధులకు గాని ఉద్యాన శాఖ అధికారులకు గానీ వారి దరఖాస్తులను అందించాలని తెలిపారు. మొదటి మూడు సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా రైతులకు ఆదాయం చేకూరుస్తుంది అన్నారు. పామాయిల్ పంటలో ఎటువంటి చీడపీడల బెడద ఉండకపోవడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి



నికర ఆదాయం పెరుగుతుందన్నారు. ఖచ్చితమైన మార్కెట్ సదుపాయం ఉండడం వలన పక్కా నీటి వ్యవస్థ కలిగిన రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు ఆసక్తి కనబరచాలన్నారు. ఉద్యాన శాఖ ద్వారా మొక్కలకు, డ్రిప్పు పరికరాలకు మరియు నాలుగు సంవత్సరాల యాజమాన్యానికి రాయితీ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి –అనుష ఆయిల్ పంప్ కంపెనీ ప్రతినిధి –కే. అరవింద్ తోపాటు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గురువారం రోజున కలెక్టర్ కార్యాలయంలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి



మాట్లాడుతూ చిన్న పిల్లలందరూ కలిసి మెలిసి సంతోషంగా ఉండాలన్నారు. బాలల సంరక్షణ కోసం అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. బాలలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షి%శీ%చారు. బాలలు విభిన్న రంగాల్లో సత్తా చాటాలని సూచించారు. బాలలంతా తమ చిన్ననాటి నుంచే ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించడానికి కష్టపడి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. పిల్లలు తమకు నచ్చిన రంగాలలో రాణించాలని సూచించారు. ఇలాంటి విషయాల్లో వారికి ఏ సహాయమైనా అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బాలల సంరక్షణ కేంద్రాల్లో చిన్నారులకు వ్యాసరచన చిత్రలేఖనం పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం బాలలను సంరక్షిస్తామని అధికారులు సంతకాలు చేశారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించినటువంటి బాల్యవివాహాల పైన నాటిక మరియు ఆటపాటలను ఉద్దేశించి ఆ పిల్లల్ని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. వీరితోపాటు అంగన్వాడికి సంబంధించిన పిల్లలు కూడా ప్రదర్శించిన పాటలను అభినందించారు. అనంతరం జిల్లాలో ఉన్న పిల్లల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది.




ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా సంక్షేమ అధికారిని శారద, అదనపు డిసిపి మల్లారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని దేవకీదేవి, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి శ్రీనివాస్, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు నరసింహులు, మంజుల, బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ మమత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము, రిలయన్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సాయి, మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు బాలల పరిరక్షణ విభాగం అధికారులు మరియు పిల్లల సంరక్షణ కేంద్రాల చిన్నారులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



పుల్కల్ మేజర్ న్యూస్బీ మండల కేంద్రమైన పుల్కల్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా ఆటపాటలతో కోలాటాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ వాతావరణం లో జరిగింది ముఖ్య అతిథిగా హాజరైన ఎం ఈ ఓ శంకర్ ముందుగా చాచా నెహ్రూ జన్మదిన సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలు దేవుని సరూపులని వారి ఆనందాలకు వారి చిలిపి చేష్టలకు సంతోషపడతామని ఆయన అన్నారు చిన్నపిల్లలతో బాలల దినోత్సవంలో పాల్గొనడం ఆనందదాయకమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ విద్యావతి, ప్రమీల, జ్యోతి ,నాగమల్లేశ్వరి, సుజాత, మాధురి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి గుండు నరహరి వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో మృతుని కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో మృతుని కుటుంబానికి తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వల్లంపట్ల రేబర్తి లద్నూర్ గాగిల్లాపూర్ మద్దూర్ గ్రామాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కోహెడ మేజర్ న్యూస్ :మండలంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నవంబర్ 14 పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారడం పట్ల తమ అనుభూతులను పంచుకున్నారు. అనంతరం వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శైలజ, కరస్పాండెంట్ అంజయ్య,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు.. సంస్కార్ విద్యాలయంలో విద్యార్థులకు క్విజ్.. వ్యాసరచన వాలీబాల్ కబడ్డీ కోకో తదితర ఆటలు ఆడించడంతో పాటు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# పుస్తకం ఒకసారి చదివాను అయిపోయిందటే సరికాదు : జిల్లా కలెక్టర్ మను చౌదరి



సిద్దిపేట:మేజర్ న్యూస్: పుస్తకాన్ని ఒకటికి పది సార్లు చదివితే అద్భుత ఫలితాలుంటాయని విజేతలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ప్రణాళికా బద్ధంగా చదివి విజయాలను అందుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు.గురువారం సిద్దిపేట జిల్లా కేంద్ర గ్రంధాలయంలో గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ మను చౌదరి హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ జిల్లాలోని గ్రంధాలయాల ద్వారా చుదువుకోవడం వలన యువత సాధించిన ఉద్యోగాల గురించి తెలియజేసి దుబ్బాక,మిరుదొడ్డి నుండి కాంపిటేషన్ ఎగ్జామ్స్ కోసం ప్రిపేర్ అవడానికి సిద్దిపేట గ్రంధాలయానికి రోజు రావడానికి యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్కడి లైబ్రరీలో సౌకర్యాలు పెంచాలని కోరారు.ప్రస్తుత సిద్దిపేట లైబ్రెరీలో పాఠకుల కోసం అదనపు గది,టాయిలెట్స్,ప్రహరీ గోడ నిర్మించాలని,పార్కింగ్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ జీవితంలో గోల్ పెద్దగా పెట్టుకుని ప్రణాళికా బద్ధంగా ప్రతిరోజూ చదివితే ఉన్నత స్థానానికి చేరుకుంటారని అన్నారు.బాబాసాహెబ్ డా.బిఆర్ అంబేద్కర్ లాంటి కష్టపడి చదువుకొని సమాజానికి ఉపయోగపడేలా ఉన్నతంగా ఎదిగిన వారిని ఆదర్శనంగా తీసుకోవాలన్నారు. టిజీపిఎస్సి గ్రూప్ 2,3 పోస్ట్ లతో పాటు అన్ని ప్రభుత్వ పోటీ పరీక్షలకు చక్కగా ప్రిపేర్ అయి రాయాలన్నారు.యుపిఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్ష కోసం తాను ఎలా చదివి మొదటిసారే విజయం ఎలా సాధించారో వివరించారు.సివిల్ సర్వీస్ మూడు విడుతల పరీక్ష కోసం ఏయే బుక్స్ చదవాలో,ఎలా ప్రిపేర్ కావాలో మోటివేషన్ చేశారు.అలాగే విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా లైబ్రరీలో అవసరమైన వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూజల హరికృష్ణ,గ్రంధాలయ అధికారులు,సిబ్బంది,వివిధ పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# బొంతపల్లిలో దారుణ హత్యలు

**-ఎపాత కక్షల కారణంగా తల్లి, కొడుకు హత్య**
**- ఉలిక్కిపడ్డ పారిశ్రామిక వాడ స్థానిక ప్రజలు**

గుమ్మడిదల మేజర్ న్యూస్:నిజమైన ప్రతీకార ఘర్షణకు నిదర్శనంగా, గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలోని వీరభద్రనగర్ కాలనీలో ఓ తల్లి-కొడుకులను అందరూ చూస్తుండగానే దారుణంగా హతమార్చిన సంఘటన స్థానిక ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది.ఈ సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకోగా, బీహార్ రాష్ట్రానికి చెందిన నాగరాజు (30) తల్లీ కొడుకులను కత్తితో పొడిచి హత్య చేసినట్లు తెలుస్తోంది.విషాదకర నేపథ్యం రెండు సంవత్సరాల క్రితం నాగరాజు కుమారుడు అనుకోకుండా నీటి సంపులో పడి మరణించాడు. తన బిడ్డ ఆ విధంగా చనిపోవడాన్ని నాగరాజు బాధగా స్వీకరించడమే కాకుండా, తన ఇంటి పక్కనే నివసించే సరోజ కుటుంబాన్ని ఆ దుర్ఘటనకు కారణమని అనుమానించాడు. సరోజ (50) మరియు అతని కుమారుడు అనీల్ (30) నాగరాజు ఇంటి పక్కనే నివసించేవారు. అతని కుమారుడి మృతి తరువాత పుట్టిన అనుమానాలు, ప్రతీకారంతో కూడిన భావాలు రెండు సంవత్సరాలుగా అతని మనసులో కాపురముండి చివరికి ఈ దారుణ చర్యకు దారితీశాయి.పాత కక్షతో హత్య బుధవారం ఉదయం, సరోజ, అనీల్ ఇంటి నుండి బయటకు వచ్చిన సమయంలో, ప్రతీకారం తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో కత్తితో ఎదురు చూస్తున్న నాగరాజు వారి మీద దాడి చేశాడు. కత్తితో సరోజ, అనీల్ను పొడిచి రక్తపు మడుగులో పడవేశాడు. తల్లి కొడుకులిద్దరూ అక్కడికక్కడే మృతిచెందగా, వారి హత్య స్థానిక ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు స్థానికుల ద్వారా బయటకు రాగా, నాగరాజు తల్లీకొడుకులపై పగ పెంచుకుని ఈ అతి కిరాతక హత్యకు పాల్పడినట్లు స్పష్టమైంది.స్థానికుల భావోద్వేగం ఈ సంఘటన పరిసర ప్రజలకు భావోద్వేగాలను కలిగించింది. ఈ హత్య ఘటనపై మాట్లాడిన స్థానికులు, నాగరాజు గత రెండు సంవత్సరాలుగా ఆగ్రహంతో ఉండేవాడని చెప్పారు. పాపం చిన్నారి మృతికి కారణం గా సరోజ కుటుంబాన్ని అనుమానించి వారిపై పగ పెంచుకున్నాడు.



ఇలాంటి సంఘటనలు పాత కక్షలు ఎంతటి ప్రమాదకరమైన ఫలితాలను కలిగిస్తాయో ఈ దారుణ ఘటనతో రుజువైంది. పోలీసుల విచారణ ఈ దారుణ హత్య జరిగిన సమాచారం అందుకున్న వెంటనే జిన్నారం సీఐ సుధీర్ కుమార్ మరియు గుమ్మడిదల ఎస్ఐ మహేశ్వర్ రెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనా స్థలంలో రక్తపు మరకలు, మృతుల స్థితి వివరాలను పరిశీలించి, ఈ సంఘటన పాత కక్షల కారణంగా జరిగిందని స్పష్టంచేశారు. నాగరాజును అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి, అతని వద్ద నుంచి మరిన్ని వివరాలను సేకరించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.మానవీయ కోణం ఇలాంటి సంఘటనలు ప్రతీకార భావాలు ఎంతటి విధ్వంసకరమైన వాటికి దారితీస్తాయో ప్రతిఫలంగా నిలుస్తాయి. మనిషి అనుభవించే బాధ, కోపం, పగ వంటి భావాలు చెడు నిర్ణయాలను తీసుకునేలా చేయడమే కాకుండా పరిసర జన సమూహాన్ని సైతం ప్రభావితం చేస్తాయి. నాగరాజు బాధను అర్థం చేసుకునే వారు ఉన్నా, అతి దుఃఖంలో తన పగను మార్చుకోవడం అతని మనస్తత్వం ఎంతటి క్షీణతకు గురైందో చూపిస్తుంది.కక్షల కారణంగా జరిగే ఘోరాలు ఇలాంటి సంఘటనలు సమాజంలో పాత కక్షలు ఎంతటి విధ్వంసం చేసేవో బోధగా నిలుస్తాయి. చిన్న చిన్న కారణాలతో పగ పెంచుకోవడం, వాటిని కాలక్రమేణా భయంకర పరిణామాలకు దారితీస్తుంది. ఇలాంటి సంఘటనలు మానవత్వం, సామాజిక సాంప్రదాయాల పరిరక్షణ కోసం అందరికీ గుణపాఠంగా నిలవాలి

# విద్యార్థులు బ్యాంకుల పట్ల, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- సదాశివపేట ఎస్బిఐ మేనేజర్ నాగేందర్**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పునరస్కరించుకొని పైలా ఉడాన్ కార్యక్రమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులు అందరికీ గొడుగులు మరియు ఉచిత ఎస్బిఐ అకౌంట్లు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సదాశివపేట మండలంలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ నాగేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్తులు అందరూ కూడా బ్యాంకు పట్ల అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని ఆయన అన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీలు చెప్పమంటే చెప్పకూడదని తెలపడం జరిగింది. విద్యార్థి దశ నుంచి పొదుపును అలవాటు చేసుకుని మీ యొక్క బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు జమ చేసుకోవాలని కోరారు. ఇందుకోసమే మీ అందరికీ కూడా జీరో అకౌంట్ లో ఇవ్వడం జరిగిందని అన్నారు.

## శ్రీ భాష్యం పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**- పాల్గొన్న టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : బాలల దినోత్సవం సందర్భంగా గురువారం నాడు సదాశివపేట పట్టణములోని శ్రీ భాష్యం పాఠశాలలో నిర్వహించిన బాలల నృత్యాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన టిజిఐఐసి చెర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అంటూ బాగా చదువుకొని తల్లిదండ్రులకు సమాజంకు దేశానికి మంచి పేరు తెచ్చుకోవాలని చెడు అలవాటులకు దూరంగా ఉండి మంచి అలవాట్లను నేర్చుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి,స్కూల్ చెర్మెన్ అశోక్ కుమార్, స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట్ నాయుడు, ఏఎంసీ చెర్మెన్ ప్రభు, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు, సత్యనారాయణ, చాట్ల సిద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను తీర్చిదిద్దడంలో ముందుండాలి**



పుల్కల్ మేజర్ న్యూస్బీ బాలల దినోత్సవం సందర్భంగా పుల్కల్ కస్తూర్బా బాలికల హాస్టల్ యందు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేర పాఠశాలను పరిశీలించారు హాస్టల్లోని విద్యార్థులకు అక్కడి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు హాస్టల్లో ఉన్న సమస్యలను విన్న అదనపు కలెక్టర్ తన దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెల్లి తీర్చుతామని చెప్పారు అనంతరం బాలల దినోత్సవం లో పాల్గొని విద్యార్థులతో తను అనుభవాలను పంచుకున్నారు ప్రతి విద్యార్థిని రేపటి బావు తరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్, స్పెషల్ ఆఫీసర్ బాలరాజ్ , ఎం పి ఓ శ్రీకాంత్ , ఏపీవో సంతోష్ ,కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ ఇందిరా, పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు : సిడిపిఓ రమాదేవి



మద్దూర్/మేజర్ న్యూస్.... నేటి బాలలే రేపటి పౌరులని సిడిపిఓ రమాదేవి అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి ఉపాధ్యాయులు శ్రీమతి ఆధ్వర్యంలో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ రమాదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సిడిపిఓ రమాదేవి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. జీవితంలో బాల్య దశదే బాలలకు తొలి మె ట్టు అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా ఆటలు పాటలు డ్రాయింగ్స్ లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పుష్పలత సి ఆర్ పి భార్గవి, ఆశ వర్కర్స్, గ్రామస్తులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం




గజ్వేల్ మేజర్ న్యూస్ :గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ ఆవులపాటివేణు ఆధ్యర్యం కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి కమలా క్రిష్టియాన ఈ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తరచూ లైబ్రరీ కి వెళుతూ విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ జీవిత నైపుణ్యాలు అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి జీవితం లో సక్సెస్ కావాలంటే పుస్తకపఠనం అలవర్చుకోవాలని విధ్యార్థులను ఉద్దేశించి చెప్పారు. లైబ్రేరియన్ డాక్టర్ వేణు మాట్లాడుతూ శ్రీ అయ్యాంకి వెంకట రమణయ్య 1968 లో మద్రాస్ లో భారత దేశంలో ఉన్న లైబ్రేరియన్ లతో మీటింగ్ ఏర్పాటు చేసి ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ ను స్థాపించి ప్రతి సంవత్సరం నవంబర్ నెల 14 నుంచి 20 వరకు జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను నిర్వహించాలని తీర్మానించి అప్పటి నుండి ఈ వారోత్సవాలను ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ అధ్యాపకులు శ్రీలత, వీరయ్య, జయరాజు, శోభారాణి, సుజాత, మొదలగు వారు పాల్గొన్నారు.